# మనం

## కృష్ణా / గుంటూరు

ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు

గురువారం | 2 | ఏప్రిల్ | 2026 | పేజీలు: 9








పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ గా ఎ.తమీమ్ అన్సారియా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గుంటూరు జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వర్తించిన వీరిని ప్రభుత్వం బదిలీ చేస్తూ పాఠశాల విద్యాశాఖ డైరెక్టరుగా నియమించింది. ఈ సందర్భంగా మంగళగిరిలోని విద్యా భవన్ లో పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులు వారిని పుష్పగుచ్చాలతో స్వాగతించారు.

-అమరావతి, మనం న్యూస్



# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పంపిణీ అర్హులైన ప్రతి ఒక్కరికి చేరువ చేయడమే లక్ష్యంగా అధికారులు పని చేయాలని గుంటూరు జిల్లా కలెక్టర్ సి.ఎం.సాయి కాంత్ వర్మ అన్నారు. ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్లను జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ బుధవారం గుండారావు పేట స్వర్ణ వార్డు పరిధిలో పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన వెంటనే పేదల పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలతో మమేకమై వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

- పారదర్శకంగా పంపిణీ
- పించన్లు పంపిణీ చేసిన కలెక్టర్
- ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్
- అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ న్యాయం చేసేందుకు కృషి
- గుంటూరు జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ

9 లో

-గుంటూరు,అమరావతి, మనం ప్రత్యేక ప్రతినిధి


# వినూత్న సాగు సుస్థిర ఆదాయం

- ఎల్ నినో పరిస్థితులపై అవగాహన కల్పించాలి
- పీఎండీఎస్తో బహుళ ప్రయోజనాలు
- ప్రకృతి వ్యవసాయంతో నేలకు మనిషికీ ఆరోగ్యం
- ఆధునిక విజ్ఞానాన్నీ సద్వినియోగం చేసుకోవాలి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

9 లో




గుంటూరు జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సి.యం. సాయి కాంత్ వర్మకు బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ సంచాలకులు ఎం. కృష్ణ తేజ ఇద్దరు 2015 బ్యాచ్ కు చెందిన ఐ.ఏ.ఎస్ అధికారులు కావడం విశేషం.



- గుంటూరు, మనంన్యూస్



4 లో

## గుంటూరు జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సాయి కాంత్ వర్మ

# గ్యాస్ కంపెనీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్




కంచికచర్ల,ఏప్రిల్ 1( మనం న్యూస్ ): స్థానిక శ్రీ రాజ్యలక్ష్మి గ్యాస్ ఏజెన్సీ ని జిల్లా జాయింట్ కలెక్టర్ ఇలకియా బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కంపెనీలో గ్యాస్ పంపిణీలోపలు అవకతవకులు జరుగుతున్నట్లు ఆమె గుర్తించారు. కంపెనీలో జరుగుతున్న అవకతవకలు దుస్తులు పెట్టుకుంటే కంపెనీని వెంటనే సీజ్ చేయాల్సి ఉందని కానీ ప్రత్యేక ఉన్న పరిస్థితులు దృష్ట్యా సీజ్ చేయటం లేదని చెప్పారు. కంపెనీకి షోకాజు నోటీసులు ఇవ్వడంతో పాటు జరిమానా కూడా విధిస్తామని తెలిపారు. ఇలాంటి తప్పులు పునరావృతం అయితే ఉపేక్షించే పరిస్థితి లేదని ఆమె కంపెనీ యాజమాన్యాన్ని హెచ్చరించారు. గ్యాస్ వినియోగదారులు కూడా తమకు కేటాయించిన టైములో మాత్రమే బుక్ చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కంపెనీ ఫిర్యాదులు అందడం తోనే తనిఖీకి రావడం జరిగిందన్నారు.

# ఏపీలో ప్రతినెల మొదటి తేదీన పేదలకు పండుగే

- సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ బాలకోటయ్య



కంచికచర్ల,ఏప్రిల్ 1 (మనం న్యూస్): ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత పాలనలో ప్రతి నెల మొదటి తేదీనే పింఛన్ల పండుగ జరుగుతోందని సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య పేర్కొన్నారు. స్థానిక డివిఆర్ కాలనీలో బుధవారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలకోటయ్య మాట్లాడుతూ, ప్రభుత్వం వచ్చిన 22 నెల కాలంలోనే పింఛన్ల కింద 50 వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం వెచ్చించిందని చెప్పారు. ప్రతినెల 2000 కోట్లకు పైగా పెన్షన్లను పంపిణీ చేస్తుందని చెప్పారు. గతంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ కాలంలో 1000 రూపాయల పెన్షన్ పెంచడానికి ఐదు సంవత్సరాల కాలం తీసుకున్నారని చెప్పారు. పెన్షన్ టెన్షన్ గా ప్రతినెల 4000 రూపాయలు అందిస్తున్నారని చంద్రబాబును కొనియాడారు. వికలాంగులకు పెన్షన్లను గతంలో కన్నా భారీగా పెంచి పంపిణీ చేస్తున్నరని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# లకిరెడ్డి మురళీ కృష్ణ రెడ్డి (యు ఎస్ ఏ) 51 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని చలివేంద్రం లో మజ్జిగ పంపిణీ



మైలవరం ఏప్రిల్ 01 మనం న్యూస్: లకిరెడ్డి పాపులమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 1987-1992 సంవత్సరాలలో 6 నుండి 10 వతరగతివరకు చదువుకొన్న పూర్వపు విద్యార్థుల సంఘం సహకారముతో వెల్వడం మెయిన్ సెంటర్ కచేరి చావిడి వద్ద నిర్వహిస్తున్న కూలింగ్ మంచి నీటి చలివేంద్రం వద్ద మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. లకిరెడ్డి మురళీ కృష్ణ రెడ్డి (యు ఎస్ ఏ) 51వ జన్మదినోత్సవాన్ని పురస్కరించు కొని వారి నాన్న ప్రవాస భారతీయులు లకిరెడ్డి చిన్న పుల్లా రెడ్డి సహకారం తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి నట్లు విద్యార్థి సంఘం నాయకులు గూడూరు నాగి రెడ్డి తెలిపారు. సుమారు 600 మంది కి పైగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శీలం వెంకట రెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులందరూ కలసి ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి గత ఏనిమిది సంవత్సరాలుగా వేసవి కాలం లో రోజు చల్లటి మంచి నీటి చలివేంద్రం తో పాటు మజ్జిగ పంపిణీ చేయడం చాలా అభినందనీయం అని, పూర్వ విద్యార్థులందరి సహకారంతో ఇటువంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించడం లో గూడూరు నాగిరెడ్డి కృషి చాలా గొప్పదని కొనియాడారు. పుట్టిన రోజులు, పెళ్లి రోజులు మొదలగు కార్యక్రమాల సందర్భంగా గ్రామస్తులెవరైనా ఈ చలివేంద్రం వద్ద మజ్జిగ పంపిణీ చేస్తుకొనేందుకు అవకాశం కలిపిస్తున్నామని, పూర్వపు విద్యార్థి సంఘం నాయకులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సబ్ బ్రాంచ్ సెక్రటరీ మరియు ట్రెజరర్ గూడూరు నాగి రెడ్డి తెలియ జేసారు. మజ్జిగ పంపిణీకి ఆర్థిక సహకారం అందించిన లకిరెడ్డి చిన్న పుల్లా రెడ్డి ని నాగి రెడ్డి అభినందించారు. మజ్జిగ పంపిణీ లో పి. గోపాల్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. గ్రామస్తులు, టిప్పర్ లారీల వారు, ఆర్ టి సి బస్సు, ఆటోలలో ప్రయాణించేవారు మజ్జిగ తాగి దప్పిక తీర్చుకొన్నారు.

# రాముడు మృతి పార్టీకి తీరని లోటు



- ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు

మైలవరం ఏప్రిల్ 01 మనం న్యూస్: తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త బోగ్యం రాముడు మృతి పార్టీకి తీరని లోటని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు గారు పేర్కొన్నారు. మైలవరం పట్టణానికి చెందిన టీడీపీ కార్యకర్త బోగ్యం రాముడు బుధవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారు వారి నివాసానికి బుధవారం విచ్చేశారు. బోగ్యం రాముడు గారి పార్థీవ దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. రాముడు గారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బోగ్యం రాముడు తెలుగుదేశం పార్టీలో నిస్వార్థంగా, నిబద్ధతతో విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. ఆయన మృతి చాలా బాధాకరం అన్నారు. టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



మైలవరం ఏప్రిల్ 01 మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం స్థానిక నియోజకవర్గం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సూచనల మేరకు వెల్వడంలో ఎం టి ఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులు,గ్రామ పంచాయతీ సభ్యుల తో కలసి పంపిణీ చేశారు. వెల్వడం గ్రామనికి ఎన్ టి ఆర్ భరోసా పథకం ద్వారా రూ. 9,57,45000 రూపాయలు ఖర్చు చేసింది. ఈ పథకం ద్వారా గ్రామానికి ఇంత సంక్షేమాన్ని అందించిన రాష్ట్ర ప్రభుత్వానికి మరియు నియోజకవర్గం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెలకు ఒక్క కొత్త పెన్షన్ (కిడ్నీ మార్పిడి) రూ.10000/- ఇవ్వటం జరిగినది. ఈ సమయానికి గాను 88% గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం పూర్తి అయినది. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు వేముల జమలయ్య, ప్రధాన కార్యదర్శి ప్రత్తిపాటి భరత్ కుమార్, మండల కార్యదర్శి బండ్రపల్లి తిరుపతిరావు, గ్రామ ఐటీడీపీ కోఆర్డినేటర్ చీలి జమలాపురి, యూనిట్ ఇంచార్జ్ దాములూరు గణేష్, 59 వ బూత్ కన్వీనర్ వేమిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, పడమర చెరువు అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు, 62 వ బూత్ కో కన్వీనర్ గోచిపాత మారయ్యా, యలమర్తి సత్తయ్య, రెహమాన్, మరియు కూరపాటి దాసు పాల్గొన్నారు.

# క్రీస్తు శాంతి మార్గమే లోకానికి దీవెన

- శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న విశ్వాసులు
- 'ముగిసిన తపస్సుకాల ఉపవాస ప్రార్థనలు'




మైలవరం ఏప్రిల్ 01 మనం న్యూస్: (శాంతినగర్) విశ్వాసులు తమలోని దుర్గుణాలతో, కోపతాపాలతో అహంకారము కలిగి తోటి మనిషి వినాశనాన్ని కోరుకుంటున్నాడని అందుకే ప్రపంచాలో పలు దేశాలు యుద్ధ వాతావరణం నడుస్తుందని, కావున ప్రతి ఒక్క మనిషి ద్వేష భావాలు వీడి యేసయ్య భోధొచిన నీ వలె నీ పొరుగు వారిని ప్రేమించు అనెడి మాటతో శాంతి మార్గమును అనుసరించాలని ఆర్సీఎం సంఘ చర్చ్ ఫాదర్, కె. అనిల్ ఫ్రాన్సిస్ తెలిపారు. ఈ రోజు విచారణ దేవాలయం (శాంతినగర్) నుంచి 16 సంఘాల కథోలిక విశ్వాసులు, జపమాల ప్రార్థనలు, సిలువ భక్తి గీతాలు ఆలపిస్తూ విచారణ పరిధిలోని చెవుటూరు కథోలిక సంఘంలోని చెవుటూరు కలువరి గట్టు వద్దకు శాంతి ర్యాలీ నిర్వహించారు. విశిష్ట అతిధి గురువు రెవ, ఫా 'తోట సునీల్ రాజు (డైరెక్టర్ విజయవాడ మైత్రాసన సోషల్ సర్వీస్ సెంటర్ ) దివ్యపుజాబలి ప్రసంగం ద్వారా మాట్లాడుతూ ఏసు క్రీస్తు తనను తాను తగ్గించుకుని సిలువను మోసి ప్రాణ త్యాగం చేశారన్నారు. కావున ప్రతి ఒక్కరూ పశ్చాతాపపడి, పాప మన్నింపు, పరివర్తన కలిగి నూతన జీవితాన్ని ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్ సిస్టర్స్, ఉపదేశకులు, దీక్షాపరులు, సభతల్లులు , సంఘపెద్దలు, చెవుటూరు మదర్ థెరిస్సా యూత్ సభ్యులు, 16 సంఘాల విశ్వాసులు పాల్గొన్నారు. అనంతరం చెవుటూరులో అన్నదానం చేశారు.




# కంచికచర్ల మండలంలో 86 శాతం పెన్షన్ల పంపిణీ

**కంచికచర్ల రూరల్, ఏప్రిల్ 1 (మనం న్యూస్ ):** కంచికచర్ల మండలంలోని 16 గ్రామాల్లో కలిపి 86 శాతం పెన్షన్లను పంపిణీ చేసినట్లు ఎంపీడీవో దేవరపల్లి వెంకటేశ్వరరావు బుధవారం తెలిపారు. మండల పరిధిలో 10,074 సామాజిక పెన్షన్లు ఇస్తున్నామని చెప్పారు. మొదటిరోజు 8,749 మందికి పెన్షన్లను పంపిణీ చేశామన్నారు. ప్రతి నెల మొదటి తేదీ ఉదయం 6 గంటలకు లబ్ధిదారుల ఇంటికి వెళ్లి సామాజిక పెన్షన్లను అందజేయడం జరుగుతుందన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందజేసిన ఎమ్మెల్యే



జగ్గయ్యపేట ఏప్రిల్ 1 (మనం న్యూస్): అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించటమే కూటమి ప్రభుత్వా లక్ష్యమని శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని 23వ వార్డు మంగలి బజార్ మరియు 1వ వార్డు యానాదుల కాలనీలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) స్థానిక నాయకులతో కలిసి అర్హులైన లబ్దిదారులకు ఇంటింటికి తిరిగి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా నేరుగా ఇంటి వద్దకే పెన్షన్ అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

### రోడ్డు పక్కన బండి వద్ద టిఫిన్ చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్



పెన్షన్ల పంపిణీలో భాగంగా ఉదయాన్నుంచే వార్డుల్లో పెన్షన్లను స్వయంగా అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ వీధిలోని రోడ్డు పక్కన పలహారాలను విక్రయించే బండి వద్ద ఆగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు అవుతున్న తీరు తదితర అంశాలను వారిని అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తదితర నేతలతో కలిసి ఆ బండి వద్ద పలహారాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, కౌన్సిలర్లు దువ్వల రామకృష్ణ, సామినేని మనోహర్, సంగెపు బుజ్జిబాబు, గొట్టే నాగరాజు, నేతలు పునుగుపాటి పుల్లారావు, షేక్ ఇజాజ్, సయ్యద్ ఉమ్మర్, షేక్ షబ్బు, ఎస్కే గౌసియా, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# నార్త్ సౌత్ ఫౌండేషన్ నాలుగు రోజుల నైపుణ్యాభివద్ధి శిక్షణ కార్యక్రమం నిర్వహించినందుకు సత్కారం



మైలవరం, ఏప్రిల్ 01 మనం న్యూస్: స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల (ఎల్ బి ఆర్ సి ఈ)లో నార్త్ సౌత్ ఫౌండేషన్, విజయవాడ చాప్టర్ సౌజన్యంతో 28-03-2026 నుండి 31-03-2026 వరకు నాలుగు రోజుల పాటు రెండు బ్యాచ్ ల కు నిర్వహించిన నైపుణ్యాభివద్ధి శిక్షణ కార్యక్రమము విజయవంతంగా నిర్వహించి నందుకు గాను నార్త్ సౌత్ ఫౌండేషన్ స్కాలర్షిప్స్ కాలేజీ కోఆర్డినేటర్ గూడూరు నాగి రెడ్డి కి ఎన్ ఎస్ ఎఫ్ మెయిన్ బ్రాంచ్ హైదరాబాద్ వారు అందజేసిన మెమోంటో ను కళాశాల ప్రెసిడెంట్ జి. శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపాల్ కె. అప్పారావు, , డీన్ అఫ్ అకాడమిక్స్ ఎమ్. శ్రీనివాస రావు చేతులమీదుగా అందుకోవడం జరిగింది. నార్త్ సౌత్ ఫౌండేషన్ స్కాలర్షిప్స్ కాలేజ్ కోఆర్డినేటర్ గూడూరు నాగి రెడ్డి మాట్లాడుతూ ఎన్ స్ ఎఫ్ స్కాలర్షిప్ పొందిన రాష్ట్రంలోని వివిధ ఇంజనీరింగ్ కళాశాలల్లో (ఆంధ్ర యూనివర్సిటీ - విశాఖపట్నం, జె ఎన్ టి యూ - కాకినాడ, నాగార్జున యూనివర్సిటీ - గుంటూరు, సిద్దార్ధ యూనివర్సిటీ - విజయవాడ, పి వి పి ఎస్ ఐ టి, ఆర్ వి ఆర్ జె సి - గుంటూరు, ఎస్ ఆర్ కే ఆర్ - భీమవరం, గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్) చదివే విద్యార్థులు సుమారు 100మంది ఈ నైపుణ్య ఆభివద్ధి శిక్షణ పొందినారని తెలిపారు. కళాశాలకు ఈ శిక్షణ కార్యక్రమము నిర్వహించే అవకాశం కల్పించినందుకు సహకరించిన కాలేజ్ యాజమాన్యం వారికీ, విజయవాడ చాప్టర్ కో ఆర్డినేటర్ వెంకట రత్నం కి, హైదరాబాద్ మెయిన్ బ్రాంచ్ వారికి గూడూరు నాగిరెడ్డి ధన్యవాదాలు తెలియ జేసారు.

# బాబు బాబు జగ్జీవన్ రామ్ కి భారతరత్న ప్రకటించాలి

- **మదర్ సర్వీస్ సొసైటీ అధ్యక్షులు మల్లాది ప్రసాదరావు**



రెడ్డిగూడెం ఏప్రిల్ 01 మనం న్యూస్: భారతదేశానికి విశిష్ట సేవలు అందించిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు కృషి చేసిన సమతా వాది, మహానేత బాబు జగజీవన్ రామ్ కి దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ప్రకటించాలని మదర్ సర్వీస్ సొసైటీ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మల్లాది ప్రసాదరావు కేంద్ర ప్రభుత్వానికి పత్రిక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ కేంద్ర మంత్రిగా, ఉప ప్రధాన మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన ఆయన ముఖ్యంగా అణగారిన వర్గాల అభ్యున్నతికి అంకితభావంతో దేశానికి ఎనలేని సేవలో అందించారని ఆయన కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలను బలపరచడంలో జగ్జీవన్ రామ్ చేసిన సేవలు అపూర్వం అని ఆయన సేవలను కొనియాడారు. ఇలాంటి మహనీయుడికి ఇప్పటివరకు భారతరత్న ప్రకటించకపోవడం చాలా బాధాకరం అని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. జగ్జీవన్ రామ్ సేవలను గుర్తించి తక్షణమే భారత ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలని మల్లాది ప్రసాదరావు విజ్ఞప్తి చేశారు. మహానేతల సేవలను గౌరవించడం ద్వారా సమాజానికి స్ఫూర్తి కలిగించవచ్చని, బాబు జగ్జీవన్ రామ్ కి భారతరత్న ఇవ్వడం సమాజానికి ఒక గొప్ప సందేశమని సామాజిక కార్యకర్త మల్లాది ప్రసాదరావు పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బాబు జగజ్జీవన్ రావు కి భారతరత్న ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.



# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నందిగామ, ఏప్రిల్ 01,మనం న్యూస్: పట్టణం లో కొత్త బస్టాండ్ సెంటర్ దగ్గర 'మానవసేవే మాధవసేవ' అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో, కొప్పు రమేష్ గురు స్వామి పీఠం వారి సహకారంతో ఏర్పాటు చేసిన నూతన చలివేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య బుధవారం నాడు కూటమి నేతలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వేసవి కాలంలో ప్రజలకు చల్లని తాగునీరు అందించడం ఎంతో గొప్ప సేవ అని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని, సేవాభావంతో ముందుకు వస్తున్న సంఘ సభ్యులను అభినందించారు. ప్రయాణికులు, కార్మికులు మరియు సాధారణ ప్రజలకు ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, మాజీ వార్డు కౌన్సిలర్లు, కూటమి నాయకులు, అయ్యప్ప సేవా సంఘం సభ్యులు, స్థానిక ప్రముఖులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అభివృద్ధి ప్రజా సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం



- **కాకరవాయిలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్**

జగ్గయ్యపేట ఏప్రిల్ 1 మనం న్యూస్: రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధి ప్రజా సంక్షేమం లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వం కృషి చేస్తోందని శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు. వత్సవాయి మండలం కాకరవాయి గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్లను శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు.తదుపరి, వత్సవాయి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను అందజేశారు.అనంతరం కాకరవాయి గ్రామ సర్పంచి గుర్రం సత్యవతి రామారావు పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు , గ్రామ సొసైటీ చైర్మన్ ఏపూరి నాగ శ్రీను, చిట్టూరి సుభాష్, బొల్లా వెంకటేశ్వరరావు, నంబూరి శ్రీనివాసరావు, చావా శాంతబాబు, ఉయ్యూరి అప్పారావు, చిట్టూరి రమేష్, కృష్ణవేణి,బొల్ల శంకరరావు, తేలప్రోలు వెంకటేశ్వర్లు అలాగే వివిధ గ్రామాలకు చెందిన కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెన్షన్లను పంపిణీ చేసిన యార్డు చైర్మన్



జగ్గయ్యపేట ఏప్రిల్ 1 మనం న్యూస్ : ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను యార్డ్ చైర్మన్ మల్లెల సీతమ్మ కొండయ్య లబ్ధిదారులకు అందజేశారు. పట్టణంలోని 14 వ సచివాలయ పరిధిలో నీ లబ్ధిదారులకు ఒకటవ తేదీ బుధవారం ఉదయం యార్డ్ చైర్మన్ మల్లెల సీతమ్మ కొండయ్య స్వయంగా లబ్ధిదారులకు పెన్షన్లను అందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను వివరిస్తూ సంక్షేమ పథకాలు, పెన్షన్లు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ప్రముఖులు మల్లెల కొండయ్య సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన తన్నీరు నాగేశ్వరరావు

జగ్గయ్యపేట ఏప్రిల్ 1 మనం న్యూస్: జగ్గయ్యపేట పట్టణం అప్సర థియేటర్ రోడ్ ఆటో స్టాండ్ వద్ద కావేటి రాంబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు లాంఛనంగా ప్రారంభించారు. వేసవి దృష్ట్యా పట్టణానికి వివిధ పనుల పైన వచ్చే బాటసారులకు మజ్జిగ, మంచినీరు అందించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, మండల సోషల్ మీడియా విద్యార్థి విభాగాల అధ్యక్షులు పల్లెబోయిన ఉమారామ్, బరిగెల వినోద్, పట్టణ ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహారెడ్డి, పట్టణ యువజన సోషల్ మీడియా అధ్యక్షులు రామిని ఉపేందర్ రెడ్డి, అమ్మూరవరపు హనుక్, తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటికి ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



- లబ్ధిదారుల ఆనందం
- ప్రజలకు అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వం

**నందిగామ, ఏప్రిల్ 01,మనం న్యూస్ః** ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు నందిగామ పట్టణం ఏడవ వార్డు పాత హరిజనవాడలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె లబ్ధిదారులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన వ్యక్తికి చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులు, విధవులకు ఈ పెన్షన్లు ఆర్థికంగా ఎంతో తోడ్పాటు అందిస్తున్నాయని పేర్కొన్నారు.పెన్షన్లు నేరుగా వారి ఇంటి వద్దకే అందించడం వల్ల లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులు పడాల్సిన అవసరం లేకుండా పారదర్శకంగా పంపిణీ జరుగుతోందని అన్నారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ప్రధానంగా తీసుకుని పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్, మాజీ వార్డ్ కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# పురపాలక సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

- ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు తాగునీటి సదుపాయం
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ, ఏప్రిల్ 01 మనం న్యూస్ః** పురపాలక సంఘం ఆధ్వర్యంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ 2026 కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య బుధవారం నాడు ఘనంగా ప్రారంభించారు. .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వేసవి కాలంలో ఎండల తీవ్రత అధికంగా ఉండే నేపథ్యంలో ప్రజలకు తాగునీటి కొరత లేకుండా చూడటం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. చలివేంద్రాల ఏర్పాటు ద్వారా ప్రయాణికులు, కార్మికులు, సాధారణ ప్రజలకు ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు.పురపాలక సంఘం ద్వారా పట్టణంలోని ముఖ్య ప్రదేశాల్లో మరిన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే ప్రజలు కూడా ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ లోవరాజు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, మాజీ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, వార్డు సభ్యులు, అధికారులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మండలంలో అద్వానంగా అంగన్వాడీ కేంద్రాలు

**వీరులపాడు ఏప్రిల్ 1, మనం న్యూస్ః** అంగన్వాడీ కేంద్రాల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలి. ఎండల తీవ్రత దృష్ట్యా పాఠశాలల్లో ఒంటిపూట బడులు ప్రభుత్వా నిర్వహిస్తుంది. కాని అంగన్ వాడి కేంద్రాల్లో ఉండేది అసలే చిన్న పిల్లలు వేసవి ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పెరుగుతున్నాయి ఎండ తీవ్రత ఉక్కబోత తో చిన్నచిన్న అంగన్వాడి కేంద్రాలలో ఉండే చిన్న గదుల్లో ఆడుకోవడం, పడుకోవడం చిన్నారులు మరింత అవస్థ పడుతూ వేడికి తట్టుకోలేక చిన్నారులు అంగన్ వాడి కేంద్రాలలో ఉండలేకపోతున్నారు. ఆ సమయంలో కనీసం ఆ కేంద్రాల్లో చల్లని తాగనీరు కూడా లేకపోవడంతో వేడి నీళ్ళు తాగలేక దాహార్తితో చిన్నారులు ఇబ్బంది పడుతున్నారని ప్రతి ఒక్క అంగన్వాడి కేంద్రానికి వాటర్ ఫిల్టర్ ఏర్పాటు, మౌలిక సదుపాయాలు కల్పించాలని.ఎండ ప్రభావ,అధిక ఉష్ణోగ్రత తీవ్రత అధికంగా ఉండడంతో పిల్లలు ఉక్కపోతకు గురవుతున్నారని. కావున చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని విద్యాశాఖ, ఉన్నత అధికారులు,ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల్లో కూడా టైమింగ్స్ వెంటనే అమలు చేయాలని తల్లితండులు అభిప్రాడుతున్నారు.వెల్లంకి గ్రామం లో ఓసి కాలనీ లో గల అంగన్వాడీ 1, టైమింగ్స్ మెయింటైన చేయటం లేదు, మరియు క్లీనింగ్ సరిగ్గా లేక బాడ్ స్మెల్ తో పిల్లలు ఇబ్బంది పడుతున్నారు. అందులో పని చేస్తున్న టీచర్ ని ప్రశ్నించగా మా సెంటర్ అసిటెంట్ మానుకొని సంసరా కాలం దాటినా కొత్తగా రూక్రూట్మెంట్ చేయాలదని సమాధానము ఇచ్చినారు. ఇప్పటి కైనా అధికారులు పట్టించుకొని అంగన్వాడీ సెంటర్ లు తనిఖీ చేసి నామ్స్ కరెక్ట్ గా మైంటైన్ చేయాలనీ స్థానిక ప్రజలు అభిప్రాయపడినారు.




# చేతక్ స్క్రీన్ అవారడ్స్ 2025లో 'ధురంధర్'కు 24 నామినేషన్లు

**గుంటూరు ఏప్రిల్ 1 మనం న్యూస్:** ఇండియన్ ఎక్స్ప్రెస్ గ్రూప్కు చెందిన స్క్రీన్ అకాడమీ, 2025 సంవత్సరానికి గాను హిందీ సినిమా, ఓటీటీ కంటెంట్లో ఉత్తమ ప్రతిభను గౌరవించే చేతక్ స్క్రీన్ అవారడ్స్ నామినేషన్లను ప్రకటించింది. అవార్డు వేడుక ఏప్రిల్ 5న నిర్వహించబడుతుంది. ఆదిత్య ధర్ దర్శకత్వంలో వచ్చిన స్ప్రై థ్రిల్లర్ 'ధురంధర్' అత్యధికంగా 24 నామినేషన్లతో ముందంజలో నిలిచింది. మోహిత్ సూరి దర్శకత్వంలోని 'సయ్యారా' 17 నామినేషన్లు సాధించగా, నీరజ్ ఘయ్వాన్ రూపొందించిన 'హోంబౌండ్' 15 నామినేషన్లు పొందింది. మొత్తం 31 విభాగాల్లో నామినేషన్లు ప్రకటించబడగా, థియేట్రికల్, ఓటీటీ విడుదలలను సమగ్రంగా ప్రతిబింబిస్తున్నాయి. 1995లో స్థాపించబడిన స్క్రీన్ అవార్డ్స్, 50 మందికి పైగా ప్రముఖ దర్శకులు, కళాకారులు, సాంస్క ృతిక ప్రముఖులతో కూడిన స్వతంత్ర, లాభాపేక్షలేని స్క్రీన్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నాయి.




# వి.అన్నవరంలో ఒకేచోట ముగ్గురు మహనీయుల విగ్రహాలు ఏర్పాటు



**వీరులపాడు ఏప్రిల్ 1, మనం న్యూస్ః** వీరులపాడు మండల పరిధిలోని వి. అన్నవరం గ్రామములో మంగళవారం రాత్రి జ్యోతిరావ్ పూలే, డా. అంబేద్కర్, బాబు జగజీవనరావ్ విగ్రహాలు ఒకే చోట ఆవిష్కరించటం చాలా గొప్ప విషయమని మరియు వీరి సేవలు ముందు తరాలవారికి స్ఫూర్తి దాయకం అని ముఖ్యఅతిథిగా పాల్గొన్న కృష్ణ మాదిగ అభిప్రయపడినారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఏంల్ఏ సౌమ్య, మడకశిర ఎం.ఏల్.ఏ. ఎమ్ ఎస్ రాజు, పామర్రు ఎమ్ ల్ ఏ వర్ల కుమార్ రాజా, మాదిగ కార్పొరేషన్ ఛైర్మెన్ ఉండవల్లి శ్రీదేవి, మరియు తదితరులు పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ. నేటి తరం యువత దివంగత నాయకుల జీవితాలను అదర్శంగా తీసుకోవాలన్నారు. సభ ఏర్పాటు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వాహకులు నిర్వహించడం జరిగింది.

# నక్సల్ రహిత భారతాన్ని నిర్మించడం మోదీ ప్రభుత్వ చారిత్రక విజయాల్లో ఒకటి



**గాంధీనగర్ ఏప్రిల్ 1మనం న్యూస్:** దేశ భద్రత పట్ల అత్యంత నిబద్ధతతో పనిచేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో.. మార్చి 31 నాటికి దేశం నక్సల్స్ రహితంగా మారుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పూర్తి విశ్వాసంతో చెప్పారు. నక్సలిజం అంతం అంచున ఉన్న ప్రస్తుత తరుణంలో, ఆయన దార్శనికత ఇప్పుడు నిజమవుతున్నట్లు స్పష్టమవుతోంది. నవ భారత నిర్మాణంలో భాగంగా అమిత్ షా నాయకత్వంలో రూపుదిద్దుకున్న ఈ పరిణామం.. కేవలం భద్రతా బలగాల ఆపరేషన్లకు మాత్రమే పరిమితం కాదు. ఇది ఒక విధ్వంసకర భావజాలం అంతానికి, అభివృద్ధికి నాంది పలకడానికి నిదర్శనం. బలమైన నాయకత్వానికి కేరాఫ్ అడ్రస్గా నిలిచే అమిత్ షా.. కేవలం చర్చల ద్వారానే నక్సలిజం సమస్యను పరిష్కరించవచ్చన్న అపోహను బద్దలుకొట్టారు. అటు అభివృద్ధిని, ఇటు భద్రతను సమన్వయం చేసుకుంటూ అమిత్ షా నడిపించిన ఈ ప్రయాణం.. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వ పటిమకు అద్దం పడుతోంది. ప్రభుత్వ పథకాల విస్తరణ, నిధుల లభ్యత, జాతీయ స్థాయి సమన్వయం అన్నీ కలిసి నక్సలిజంపై ఈ నిర్ణయాత్మక పోరాటాన్ని సాధ్యం చేశాయి. అందుకే నక్సల్ రహిత భారతాన్ని నిర్మించడం అనేది మోదీ ప్రభుత్వ చారిత్రక విజయాల్లో ఒకటిగా నిలిచిపోతుంది.

# గుంటూరు జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సాయి కాంత్ వర్మ



**గుంటూరు, ఏప్రిల్ 1 మనంప్రతినిధిః** గుంటూరు జిల్లా నూతన కలెక్టర్ గా సి.యం. సాయి కాంత్ వర్మ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు 2015 బ్యాచ్ ఐ.ఏ.ఎస్ అధికారి విశాఖపట్నంలో అసిస్టెంట్ కలెక్టర్ గా రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ గా, పూర్వ శ్రీకాకుళం జిల్లా సీతంపేట ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిగా వై.ఎస్.ఆర్ కడప జిల్లా జాయింట్ కలెక్టర్ గా గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా ఎపి టౌన్షిప్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గా ఆంధ్ర ప్రదేశ్ ఎకనామిక్ డెవలప్మెంట్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా ఇప్పటి వరకు పనిచేశారు. మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ జిల్లా సర్వతోముఖ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు ఎంతో ప్రాముఖ్యం ఉన్న జిల్లాకు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించడం ఆనందంగా ఉందన్నారు నమ్మకంతో ప్రభుత్వం, ముఖ్యమంత్రి నియమించడం జరిగింది వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేయుటకు శాయశక్తుల కృషి చేస్తామని అన్నారు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు క్షేత్ర స్థాయి వరకు పక్కాగా అమలుకు శ్రద్ధ వహిస్తామన్నారు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర విజన్ 2047 పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్ పథకాల పట్ల ప్రజల సంతృప్తి స్థాయి పెరుగుదల తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు ప్రజలకు మంచి సేవలు అందించుటకు ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజల భాగస్వామ్యంతో సమష్టిగా కృషి చేస్తామని చెప్పారు ముందుగా వేద పండితులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించారు ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్‌కె. మయూర్ అశోక్ గుంటూరు జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు గుంటూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు జిల్లా అధికారులు తహసీల్దార్లు పాల్గొన్నారు.

# కెనాల్ రోడ్డుపై షాపుల యజమానులకు కౌన్సిలింగ్



**విజయవాడ, ఏప్రిల్ 1 (మనం న్యూస్):** విజయవాడలో వ్యూహాత్మకంగా నగరాభివృద్ధికి ట్రాఫిక్ పోలీసు అధికారులు విశేషంగా కృషి చేస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు ట్రాఫిక్ డిసిపి షేక్ షరీన్ బేగం, వన్ ట్రాఫిక్ ఏసిపి రామ్ చంద్రరావు పర్యవేక్షణలో వన్ ట్రాఫిక్ సెక్టర్ 1 సిఐ ఉమామహేశ్వరరావు మంగళవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. వ్యూహాత్మక నగరాభివృద్ధి కోసం 'తాత్కాలిక నగర ప్రణాళికా మార్పులు చేస్తూ, స్పెషల్ డ్రైవ్ చేశారు. విజయవాడ వన్ టౌన్ కెనాల్ రోడ్డు నుండి గద్ద బొమ్మ వరకు వాహనదారులకు, ట్రాఫిక్ కి అంతరాయం కలిగిస్తున్న షాపులను అప్పటికపుడు వన్ ట్రాఫిక్ ఆర్ ఎస్సై బర్ల శ్రీధర్, సిబ్బంది తొలగించారు. రోడ్డుపై వస్తువులు పెట్టి అమ్మే పద్ధతిలో ట్రాఫిక్ కి అంతరాయం కలుగుతోందని, వాటిని తొలగించి, సదరు షాప్ ల యజమానులను పిలిచి అక్కడే కౌన్సిలింగ్ నిర్వహించారు. రోడ్డుమీద అడ్డదిడ్డంగా పెట్టి విక్రయిస్తున్న వివిధ రకమైన వస్తువులను తొలగించారు. మీరు మీ ఫ్యామిలీతో ఎక్కడికైనా షాపింగ్ కి వెళ్ళినపుడు, ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే, మీకు అసౌకర్యం కలిగితే, ఎలా ఉంటుందో, అదే విధంగా ఇక్కడి పరిస్థితిని ఊహించాలని కోరారు. షాపుల వ్యాపారులు వస్తువులను లోపల పెట్టుకోవాలని తెలియజేశారు. ట్రాఫిక్ కి అంతరాయం కలిగిస్తూ, ఇదే విధంగా ఉంటే, ట్రాఫిక్ పరమైన కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వన్ ట్రాఫిక్ ఆర్ ఎస్సై బర్ల శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

## మైలవరం నియోజకవర్గంలో రూ.17.30 కోట్ల పింఛన్ల పంపిణీ



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 1 (మనం న్యూస్): ఎన్టీఆర్ భరోసా పథకం కింద మైలవరం నియోజకవర్గంలో 40,065 మందికి రూ.17.30 కోట్ల పింఛన్ సొమ్మును ఈ నెల పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు గ్రామంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన పింఛన్లను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు కూటమి నేతలతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. మండలాల వారీగా పింఛన్ వివరాలు ఇలా ఉన్నాయి. రెడ్డిగూడెం మండలంలో 7,074 మందికి రూ.3.04 కోట్లు, మైలవరం మండలంలో 9,408 మందికి రూ.4.06 కోట్లు, విజయవాడ రూరల్ మండలంలో 5,416 మందికి రూ.2.32 కోట్లు, జి.కొండూరు మండలంలో 8,406 మందికి రూ.3.60 కోట్లు, ఇబ్రహీంపట్నం మండలంలో 4,682 మందికి రూ.2.01 కోట్లు, కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో 5,180 మందికి రూ.2.27 కోట్లు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెంచిన సామాజిక భద్రత పింఛన్లు లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. లబ్ధిదారుల తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్‌గా దొండేటి పెద్ద రామిరెడ్డి నియామకం

మార్కాపురం,ఏప్రిల్,1,(మనం న్యూస్): ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖకు అనుబంధంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ మార్కాపురం జిల్లా కోఆర్డినేటర్గా దొండేటి పెద్ద రామిరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ దాసరి శ్రీనివాసులు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారిక నియామక పత్రాన్ని విడుదల చేశారు. ఈ నియామక పత్రాన్ని ఈరోజు హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ స్టేట్ కోఆర్డినేటర్ సందిరెడ్డి కొండలరావు ద్వారా అందుకోవడం జరిగింది. హిందూ సంస్కృతి పరిరక్షణ, సనాతన ధర్మ ప్రచారం, యువతలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడం, ధార్మిక విలువల పట్ల అవగాహన కల్పించడం వంటి లక్ష్యాలతో హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ నిరంతరం పనిచేస్తుంది.. ఈ కార్యక్రమాలను గ్రామ స్థాయి నుంచి మండల, జిల్లా స్థాయి వరకు విస్తరించేందుకు కోఆర్డినేటర్ల పాత్ర ఎంతో కీలకం.. ఈ నేపథ్యంలో మార్కాపురం జిల్లా కోఆర్డినేటర్గా నియమితులైన దొండేటి పెద్ద రామిరెడ్డి తన అనుభవం, నిబద్ధతతో ట్రస్ట్ కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్తారని ట్రస్ట్ ఆశాభావం వ్యక్తం చేసింది.. ఇక



ఈ సందర్భంగా దొండేటి పెద్ద రామిరెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ దాసరి శ్రీనివాసులుకి, స్టేట్ కోఆర్డినేటర్ సందిరెడ్డి కొండలరావుకి కృతజ్ఞతలు తెలిపారు. హిందూ ధర్మ పరిరక్షణ, ప్రచారం కోసం అంకితభావంతో పనిచేస్తూ, ట్రస్ట్ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ఆలయాల అభివృద్ధి, ధార్మిక కార్యక్రమాల విస్తరణ, యువతలో సంస్కార బోధనపై ప్రత్యేక దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. ఈ నియామకం ద్వారా మార్కాపురం జిల్లాలో హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ కార్యకలాపాలు మరింత వేగం పొందుతాయని, భక్తులకు మరింత చేరువ కావడంతో పాటు ధార్మిక చైతన్యం పెరుగుతుంది. రామిరెడ్డి జిల్లా కోఆర్డినేటర్ గా నియామకం పట్ల జిల్లాలోని పలువురు ఆధ్యాత్మికవేత్తలు, ధార్మిక సంస్థలు శుభాకాంక్షలు తెలిపారు.

# పేదలకు తక్షణ వైద్య సహాయం

- **23 మందికి రూ.40.68 లక్షల ఎల్.ఓ.సీలు**



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 1 (మనం న్యూస్): కూటమి ప్రభుత్వంలో పేదలకు తక్షణ వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు గ్రామంలో బుధవారం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా మంజూరైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సి)లను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్చి 13 నుంచి 31 వరకు పంపిన అర్జీలకు గాను 23 మందికి రూ.40,68,061ల విలువైన ఎల్.ఓ.సీలు మంజూరైనట్లు వెల్లడించారు. రాష్ట్రం ఆర్థిక సవాళ్లు ఎదుర్కొంటున్నప్పటికీ, పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం విస్మరించడం లేదని పేర్కొన్నారు. కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజాసంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఆయన అన్నారు. అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సకాలంలో ఎల్.ఓ.సీలు అందడం వల్ల తక్షణ వైద్య సేవలు పొందుతూ కొత్త ఆశలు కలుగుతున్నాయని లబ్ధిదారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరులో దేవస్థానాల 10వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహణ



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 1,(మనం న్యూస్): ఇబ్రహీంపట్నం మండలం చిలుకూరు గ్రామంలో శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం మరియు శ్రీ సీతారామ స్వామి వారి 10వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు సాదర స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకున్నారు. పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, గ్రామాల్లో దేవాలయాలు సామాజిక ఐక్యతకు ప్రతీకలని, ఇటువంటి వార్షికోత్సవాలు ప్రజల్లో భక్తి, సాంప్రదాయ విలువలను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అమరావతికి తిరుగులేని చట్టబద్ధత రైతుల త్యాగానికి న్యాయం, రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది



గుంటూరు ఏప్రిల్ 1(మనం న్యూస్ ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతిని ఏకైక రాజధానిగా చట్టబద్ధత కల్పించడం చారిత్రక నిర్ణయమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు అమరావతి అభివృద్ధికి కృషి చేసిన ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు అమరావతి కేవలం రాజధాని మాత్రమే కాకుండా వేల సంవత్సరాల చరిత్ర సంస్కృతి నాగరికతకు ప్రతీకగా నిలుస్తుందని, 29 గ్రామాలకు చెందిన రైతులు సుమారు 29,000 ఎకరాల భూమిని స్వచ్ఛందంగా ఇచ్చి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు రైతుల త్యాగం మహిళల దీక్ష ప్రజల విశ్వాసమే అమరావతి నిర్మాణానికి పునాది అని గత ప్రభుత్వంలో అమరావతిని రాజకీయ ప్రయోజనాల కోసం మూడు భాగాలుగా విభజించడం వల్ల రాష్ట్రానికి చెందిన ఐదు సంవత్సరాల అమూల్యమైన కాలం వృథా అయిందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి విమర్శించారు రైతులను అవమానించడం ఉద్యమాలను అణచివేయడం వంటి ఘటనలు రాష్ట్ర చరిత్రలో మచ్చగా మిగిలిపోయాయని 1631 రోజుల పోరాటం కేవలం ఉద్యమం మాత్రమే కాదు అది ఆత్మగౌరవ యుద్ధమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి అభివర్ణించారు. రాజధాని అనేది ఎన్నికల కోసమో తాత్కాలిక ప్రయోజనాల కోసమో కాదని తరతరాల భవిష్యత్తు కోసం నిర్మించబడాల్సినదని ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు అమరావతి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు గ్రోత్ ఇంజిన్గా మారబోతుందని ప్రస్తుతం రూ.56,000 కోట్లతో 91 కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులు అమలు దశలో ఉన్నాయని వివరించారు పెట్టుబడులు రావాలంటే స్పష్టత స్థిరత్వం అవసరమని ఆ నమ్మకాన్ని అమరావతి కల్పిస్తుందని ఆమె తెలిపారు ఈ ప్రాజెక్ట్కు ప్రధాని నరేంద్ర మోదీ గారి మద్దతు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టి బలంగా నిలుస్తున్నాయని అన్నారు అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువనేత నారా లోకేష్ కృషి అమరావతి నిర్మాణంలో కీలకమని అభినందించారు అమరావతి నిర్మాణం రైతుల త్యాగానికి సమాధానం మాత్రమే కాకుండా తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు పొట్టిశ్రీరాములు త్యాగంతో ఏర్పడిన ఆంధ్ర రాష్ట్రం ఇప్పుడు రైతుల త్యాగంతో రాజధానిని నిర్మించుకుంటోందని ఎన్ని సవాళ్లు ఎదురైనా తిరిగి లేచి నిలబడగల సత్తా తెలుగు ప్రజలకు ఉందని గర్వంగా పేర్కొన్నారుపార్లమెంట్ సాక్షిగా అమరావతికి చట్టబద్ధత లభించడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు.

## ప్రజాసంక్షేమమే లక్ష్యం



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 1 (మనం న్యూస్): ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం కొండపల్లి మున్సిపాలిటీ 26వ డివిజన్ కొత్తగేటు ప్రాంతంలో బుధవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాథ్ (చిన్ని) ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా జంపాల సీతారామయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ నిరంతరం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు కోయ నెహ్రూ, డైరెక్టర్ రాగాల జమలయ్య, ఎస్ సి సెల్ నాయకుడు కొత్తపల్లి ప్రకాష్ , నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, హైదర్, మేడ శ్రీను, చినుకుని విజయ, కొరటా శ్రీనివాసరావు తదితరులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏఎన్యూ సీడీఈ  పీజీ ప్రవేశాలకు గడువు పొడిగింపు

## దూరవిద్యా కేంద్ర డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు




గుంటూరు ఏప్రిల్1 మనం న్యూస్ః ఆచార్య నాగార్జున విద్యాలయం దూరవిద్య కేంద్రం పరిధిలో ఆయా పీజీ కోర్సులలో ప్రవేశాలకు గడువు ప్రక్రియను ఈనెల 10వ,తేదీ వరకు పొడిగించినట్లు దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు తెలిపారు.2026 క్యాలెండర్ సంవత్సరం ఆయా పీజీ కోర్సులలో ప్రవేశాల కోసం దరఖాస్తుల గడువును యూజీసీ- డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో అధికారికంగా పొడిగించినట్లు ఆయన వెల్లడించారు. ఎంబీఏ,ఎంసీఏ కోర్సులుతో పాటు అన్ని ఆరట్స్ సైన్స్ పీజీ కోర్సులలో ప్రవేశాలకు దరఖాస్తుల ప్రక్రియ, ఫీజు చెల్లింపుకు తుది గడువుగా ఈనెల 10వ,తేదీని నిర్ణయించినట్లు చెప్పారు. ఇప్పటికే ప్రవేశ దరఖాస్తు ఫారం లింక్ అందుబాటులో ఉండి, విద్యార్థులు ్ఘఖిఛీ. ఖజౌ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.సీ-2026 ప్రవేశాల కోసం ఇప్పటివరకు దరఖాస్తు చేయలేకపోయిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వెంటనే తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు.

# శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానంలో వైభవంగా ద్వజస్తంబ ప్రతిష్టా



హనుమాన్ జంక్షన్ : ఏప్రిల్ 1ః హనుమాన్ జంక్షన్ విజయవాడ రోడ్ లోని వేలేరు ముఖద్వారం వద్ద ఉన్న శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం లో జివద్వజ శిఖర ప్రతిష్ట బుదవారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని హనుమాన్ జంక్షన్ కు చెందిన కలపాల రంగారావు,ఉషారాణి, కుమారుడు రవికిరణ్, కుమార్తె రధక నిర్వహించారు. బుధవారం ఉదయం 5 గంటలకు మంగళవాయిద్య గోష్టి, మృదంగం, వేణువాదనం, ఉదయం 8 గంటలకు గోపూజ, విశేషపూజలు, పూజావిధానాలు, మాతృ కుంభాభిషేకాలు, మండలార్చన, యంత్రార్చన, పఠనాది కార్యక్రమాలు, నిత్య హోమములు, వేదపారి గణపత్యము, ధాన్యాభిషేకము, రుద్రాభిషేకము, ఉదయం గం 9.22 నిమిషాలకు ఉత్తరాభిముఖ నక్షత్రయుక్త పుణ్యకాలంలో లక్ష పుష్పార్చనము నందు యంత్ర స్థాపన, దేవతా విగ్రహ ప్రతిష్ట మహోత్సవము  వేద మంత్రాల మధ్య వేద పండితులు నిర్వహించారు.. అనంతరం కళ్యాణము, కుంభ దర్శనం, ధ్వజ దర్శనం మహోత్సవములు, విశేష శాంతి కార్యక్రమం, మహానైవేద్యము, పంచామృత స్నానము చేశారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నప్రసాద వితరణ జరుగును. ఈ కార్యక్రమానికి హనుమాన్ జంక్షన్ చుట్టు పక్కల గ్రామాల నుండి భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలు గత నెల 28 నుండి కలపాల రంగారావు కుటుంబ సభ్యుల ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు.

# స్విమ్మింగ్ పోటీలకు శాప్ చైర్మన్ కు ఆహ్వానం

జగ్గయ్యపేట ఏప్రియల్ 1 మనం న్యూస్ః ఏప్రియల్ 5 న జగ్గయ్యపేటలో జరగనున్న స్విమ్మింగ్ పోటీలకు విచ్చేయవలసిందిగా శాప్ చైర్మన్ రవి నాయుడు ని కలిసి మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థచైర్మన్ రవి నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసి, ఏప్రిల్ 5న జగ్గయ్యపేటలో నిర్వహించనున్న స్విమ్మింగ్ పోటీలకు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ఆహ్వానించారు. ఈ ఆహ్వానం పట్ల రవి నాయుడు  సానుకూలంగా స్పందించినట్లు చైర్మన్ రాఘవేంద్ర తెలిపారు . ఈ సందర్భంగా చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్టీఆర్ జిల్లా ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) , జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) , కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ , ప్రభుత్వ విప్  నందిగామ ఎమ్మెల్యే  తంగిరాల సౌమ్య , ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రియేటివ్  కల్చరల్ కమిషన్ చైర్పర్సన్ తేజస్వి పొడపాటి , షాప్ ఎండీ  ఎస్. భరణి , తదితర అధికారులు పాల్గొననున్నట్లు మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర తెలిపారు.  జగ్గయ్యపేట చరిత్రలో తొలిసారి స్విమ్మింగ్ పోటీలు నిర్వహించ బడుతున్నాయనీ. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల నుండి సుమారు 300 మంది స్విమర్స్ పాల్గొననున్నట్లూ వివరించారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి  ఎమ్మెల్యే రాజగోపాల్ సహకారం, కౌన్సిలర్లు మరియు డ్రీమర్స్ స్విమ్మింగ్ అసోసియేషన్ కీలక పాత్ర పోషిస్తు న్నాయని మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర తెలిపారు .ఈ గొప్ప కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరూ పాల్గొని సహకరించాలని మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర కోరారు.



# చిన్నారులతో ముచ్చటించిన కలెక్టర్  రైతులకు అండగా ఎమ్మెల్యే

**పేదల పెన్నిధి 'ఎన్టీఆర్ భరోసా', చిన్నారుల కోసం నూతన అంగన్వాడీ ప్రారంభం**

**అభివృద్ధి పథంలో బుచ్చిపాపన్నపాలెం- కలెక్టర్ కృతిక శుక్లా , ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు సంక్షేమ యజ్ఞం**



నరసరావుపేట ఏప్రిల్ 01 (మనం న్యూస్ ప్రతినిధి)ః పల్నాడు జిల్లాలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పాలనా యంత్రాంగం ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగుతున్న తీరుకు బుచ్చిపాపన్నపాలెం వేదికైంది. బుధవారం రొంపిచర్ల మండలం బుచ్చిపాపన్నపాలెం గ్రామంలో పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా మరియు నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు గారు సంయుక్తంగా పర్యటించి, పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.

### చిన్నారుల చెంతకు కలెక్టర్ - అంగన్వాడీ కేంద్రం ప్రారంభోత్సవం

గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ కేంద్రాన్ని వారు ప్రారంభించారు ఈ సందర్భంగా కలెక్టర్ కృతిక శుక్లా గారిలోని మానవీయ కోణం అందరినీ ముగ్ధులను చేసింది హోదాను పక్కన పెట్టి సామాన్యురాలిగా చిన్నారుల చెంత నేలపై కూర్చుని వారితో ఆత్మీయంగా ముచ్చటించడం చూపరుల మనసు గెలుచుకుంది. అంగన్వాడీల్లో నాణ్యమైన పౌష్టికాహారం విద్యా ప్రమాణాల అమలుపై ఆమె ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు.ఎన్టీఆర్ భరోసాతో సామాన్యుడికి అండ - ఎమ్మెల్యే చదలవాడ ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా లబ్ధిదారులకు పింఛన్లను కలెక్టర్ ఎమ్మెల్యే గారు స్వయంగా పంపిణీ చేశారు ప్రతి పేదవాడి ఇంటికి సంక్షేమ ఫలాలు చేరాలన్నదే ప్రభుత్వ ఆశయమని, డాక్టర్ చదలవాడ అరవింద బాబు పునరుద్ఘాటించారు నిరంతరం ప్రజల కోసం పరితపించే ఎమ్మెల్యే గారి చొరవను గ్రామస్తులు కొనియాడారు.

### పాడి రైతులకు రక్షణ కవచం - గాలికుంటు వ్యాధి టీకా పంపిణీ

జాతీయ పశు వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా గాలికుంటు వ్యాధి (ఊత్ని) టీకా పంపిణీని ఎమ్మెల్యే ప్రారంభించారు పశువర్ధక శాఖ మెడికల్ క్యాంపును పరిశీలించిన ఆయన పాడి రైతు ఆర్థికంగా ఎదిగినప్పుడే గ్రామం బాగుంటుంది వ్యాధి నివారణ చర్యలతో పశువులను కాపాడుకోవాలి అని పిలుపునిచ్చారు విద్యార్థులతో ముఖాముఖి - పాఠశాల సందర్శన స్థానిక ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన కలెక్టర్ మరియు ఎమ్మెల్యే గారు విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించారు భావి భారత పౌరులుగా ఎదగాలని విద్యార్థులను ప్రోత్సహిస్తూ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఒకే వేదికపై కార్యదక్షత కలిగిన కలెక్టర్ నిబద్ధత కలిగిన ఎమ్మెల్యే పాల్గొనడంతో బుచ్చిపాపన్నపాలెంలో పండుగ వాతావరణం నెలకొంది ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మొండితోక రామారావు మొండితోక రాణి నాయకులు అధికారులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు.

# న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తా

**బార్ అధ్యక్షుడు కరీముల్లా.**

**కొత్తగా ఎన్నికైన బార్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం.**

**న్యాయవాదులకు మేలు చేస్తాంః కార్యవర్గం**



నందిగామ ఏప్రిల్ 01, (మనం న్యూస్)ః న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తానని బార్ అసోసియేషన్ అద్యక్షులు షేక్ కరీముల్లా తెలిపారు.

బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యుల సమావేశం బార్ అసోసిషన్ హల్ నందు జరిగినది. ఆంధ్రప్రదేశ్ మరియు పరిసర ప్రాంతాలలో బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గాలు ఎన్నికై ప్రమాణస్వీకారం చేస్తున్న నేపథ్యంలో నందిగామలో షేక్ కరీముల్లా ప్యానెల్ ఘనవిజయం తర్వాత నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 2026/2027వ నందిగామ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సమావేశం బుధవారం ఉదయం 11.30 గంటలకు నందిగామ బార్ అసోసియేషన్ ఎలక్షన్ అధికారి అయిన టివివియస్ శర్మ, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ వేల్పుల ప్రభాకర్ రావు నుంచి నూతన కార్యవర్గ సభ్యులు బాధ్యతలు స్వీకరించినారు. కార్యవర్గ సభ్యులుః అధ్యక్షులు షేక్ కరీముల్లా,ఉపాధ్యక్షులు చాపల శివరామకృష్ణ, ప్రధాన కార్యదర్శి చెరుకుమల్లి రామారావు,సంయుక్త కార్యదర్శి బలుసు పాటి సురేష్, లైబ్రేరియన్ జెట్టి కృష్ణ, ట్రెజరర్ బొడ్డు ఈశ్వరమ్మ, స్పోరట్స్ అండ్ కల్చరల్ నూతక్కి తారా సింగ్, లేడీ రిప్రజెంటివ్ కోయ దివ్య, సీనియర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ 1 చావల సాంబశివరావు, సీనియర్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ 2. వేమూరి సత్యనారాయణమూర్తి లేడీ రిప్రజెంటేటివ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చావల లక్ష్మీ దుర్గ, జూనియర్ ఎగ్జిక్యూటివ్ కమిటి మెంబర్స్ కస్తాల శ్రీ చరణ్, దారెల్లి అరుణ్ కుమార్, శెట్టి వెంకటేశ్వరరావు,మద్దుకూరి శిరీష విరందరి చేత నూతన కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసినారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన షేక్ కరీముల్లా ప్రమాణ స్వీకారం అందరి న్యాయవాదుల మధ్య న్యాయవాదుల బాగు, న్యాయవాదుల రక్షణ కొరకు, న్యాయవాదుల ఆశయాల కొరకు,తను అహర్నిశలు శ్రమిస్తానని తనకు ఇచ్చినటువంటి అవకాశాన్ని ఎట్టి పరిస్థితుల్లో కూడా జారవిడవనని తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరి కి శిరస్సు వంచి ధన్యవాదాలు తెలియజేస్తూ తనను ఆదరించనటువంటి వాళ్లకు కోసం కూడా పోరాడుతానని తన గెలుపు కృషి చేసిన ప్రతి న్యాయవాదికి తన గెలుపుని కాదనుకున్న ప్రతి ఒక్క న్యాయవాదికి న్యాయపరంగా ప్రభుత్వం నుండి గాని ఇతర ఏ అంశాల పైన గాని తను ముందుండి పోరాడి ఆ న్యాయవాదులకు సరైె నటువంటి న్యాయం చేకూరుస్తామని తెలియజేశారు.

# క్షేత్రస్థాయిలో వ్యర్థాలపై ప్రజలకు అవగాహన




• **కమిషనర్ మయూర్ ఆశోక్**

**గుంటూరు ఏప్రిల్ 1 (మనం న్యూస్ ప్రతినిధి)**: గుంటూరు నగరంలో ప్రజారోగ్యానికి భంగం కలిగించేలా రోడ్లమీద డ్రైన్లలో వ్యర్థాలు వేసే వారిపై భారీ మొత్తంలో అపరాధ రుసుం విధించాలని నగర కమిషనర్ కె.మయూర్ ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజారోగ్య విభాగం సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగర ప్రజలు మరియు సంస్థలు నగర పరిశుభ్రతకు సహకరించాలని ప్రజారోగ్యానికి భంగం కలిగేలా రోడ్లు డ్రైన్లలో చెత్త వేయకుండా ప్రజారోగ్య కార్మికులు కమర్షియల్ చెత్త సేకరణ వారికే అందించాలన్నారు ప్రజారోగ్య అధికారులు మరియు కార్యదర్శులు తమ ప్రాంతాలను స్వచ్ఛ ప్రాంతాలుగా ప్రకటించుకునేలా పిన్ పాయింట్ గా పారిశుధ్య పనులు జరిగేలా చూడాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం కూడా స్వచ్ఛత పై అధిక ప్రాధాన్యతనిస్తూ స్వయంగా ముఖ్యమంత్రే సాసా వంటి కార్యక్రమాలలో నేరుగా పాల్గొంటున్నారన్నారు గుంటూరు నగర పాలక సంస్థ స్వచ్ఛ సర్వేక్షణ్ లో ఇప్పటికే సూపర్ లీగ్ సిటీ స్థానాన్ని కైవసం చేసుకుందని ఆ స్థానాన్ని నిలబెతుకునేలా ప్రతి ఒక్కరు అంకిత భావంతో పనిచేయాలన్నారు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నూతన నిబంధనల మేరకు వ్యర్థాల విభజన పై క్షేత్ర స్తాయిలో ప్రజలకు అవగాహన కలిగించాలని డెప్యూటీ కమిషనర్లు కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు ప్రతి వార్డులో ప్రస్తుతం ఉన్న ఆర్ ఆర్ ఆర్ క్లస్టర్ కంపోస్ట్ బిన్ లను సద్వినియోగం చేసుకోవాలన్నారు వారం రోజుల కాల వ్యవధిలో భవన నిర్మాణ వ్యర్థాలను తొలగించాలని తదుపరి ఎవరైనా వేస్తె అపరాధ రుసుము విధించాలన్నారు ప్రతి డివిజన్లో గ్యాంగ్ వర్క్ డ్రైన్ల శుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వీధి కుక్కలకు వ్యాక్సినేషణ్ కోసం డాగ్ క్యాచర్స్ వార్డులోకి వచ్చినప్పుడు కార్యదర్శులు మరియు ఇన్స్పెక్టర్లు సమన్వయం చేసుకోవాలన్నారు. సమావేశంలో సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు జి. సాంబశివరావు ఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మీనారాయణ, విఎయస్ డాక్టర్ నాగేశ్వరావు శానిటరీ సూపర్వైజర్లు ఇన్స్పెక్టర్లు కార్యదర్శులు పాల్గొన్నారు

## రిజిస్ట్రేషన్ శాఖ డీఐజీగా బాధ్యతలు
# స్వీకరించిన కె. రామారావు



**విజయవాడ, ఏప్రిల్,1(మనం న్యూస్)**: ప్రజలకు మరింత రిజిస్ట్రేషన్ శాఖ కార్యకలాపాలు చేరువగా,సౌకర్యవంతంగా చేసేందుకు కృషి చేస్తానని డిఐజి కె.రామారావు తెలిపారు. విజయవాడలోని పంట కాలువ రోడ్డులోని కార్యాలయంలో బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖలో కీలక మార్పు చోటుచేసుకుంది. ఇప్పటివరకు జిల్లా రిజిస్ట్రార్గా సమర్థవంతమైన సేవలు అందించిన కె. రామారావు ( ఎంబిఏ,బియల్) పదోన్నతిపై డి.ఐ.జి గా బాధ్యతలు స్వీకరించారు. బుధవారం ఆయన తన నూతన కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కార్యాలయ సిబ్బంది మరియు పలువురు ప్రముఖులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ శాఖాపరమైన విధులను మరింత పారదర్శకంగా, ప్రజలకు చేరువయ్యేలా నిర్వహిస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వానికి మరియు ఉన్నతాధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రామారావు నియామకం పట్ల రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది

**ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్**



**గుంటూరు పెదకూరపాడు ఏప్రిల్ 1(మనం న్యూస్ ప్రతినిధి)**: గుంటూరు పెద్దకూరపాడు నియోజకవర్గం అచ్చంపేట మండలం నీలేశ్వరపాలెంలో 40 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన డ్రైనేజీ, సిసీ రోడ్లను ప్రారంభించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ స్కూళ్లలో మధ్యాహ్న భోజన పథకం తనిఖీ చేసిన ఎమ్మెల్యే. గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్న ఎమ్మెల్యే నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో రోడ్లు డ్రైనేజీ నిర్మాణాలకు చర్యలు తీసుకుంటామన్న ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా రానున్న రోజుల్లో ప్రణాళికా బద్ధంగా పని చేస్తామన్న ఎమ్మెల్యే కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా పని చేయాలి



• **ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్**

**గుంటూరు పెదకూరపాడు ఏప్రిల్ 1( మనం న్యూస్ ప్రతినిధి)**: ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు పర్యటనలో భాగంగా అచ్చంపేట మండలం నీలేశ్వరపాలెం సచివాలయ సిబ్బందితో సమావేశమైన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గ్రామ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగ సచివాలయ సిబ్బంది పనిచేయాలన్న ఎమ్మెల్యే గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను వివరించడంతోపాటు అర్హులైన వారికి పథకాలు అందేలా పనిచేయాలని సూచించిన ఎమ్మెల్యే రెవెన్యూ సమస్యల పై ప్రత్యేక దృష్టి పెట్టి త్వరిత గతిన సమస్య పరిష్కారం అయ్యేలా పని చేయాలన్న ఎమ్మెల్యే.గ్రామంలోని డ్రైనేజీలను పూడిక తీయించాలని ఆదేశించిన ఎమ్మెల్యే. కార్యక్రమంలో ఎమ్మార్వో ఎండిఓ మండల పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మండలంలో ఉపాధి హామీ పనులు ప్రారంభం




**కంచికచర్ల రూరల్,ఏప్రిల్ 1(మనం న్యూస్ )**: కంచికచర్ల మండలంలో 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పనులను బుధవారం జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏ రాము ప్రారంభించారు. పరిటాల గ్రామంలో వంటకాలువ పూడికతీత పనులను ఉపాధి కూలీలతో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధి శ్రామికులందరూ ఉదయాన్నే ఆరు గంటలకే పనులకు వచ్చి ఎండ తీవ్రత రాకముందే పనులు పూర్తి చేయాలని పీడీ ఉపాధి కూలీలకు సూచించారు. ప్రతి కుటుంబానికి 125 రోజులు పనిదినాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కేవైసీ చేయించుకున్న వారికి ముఖ ఆధారిత ద్వారా మాత్రమే హాజరు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు కనీస వేతనం 307 రూపాయలు ఇవ్వడం జరుగుతుంద న్నారు. ఎంపిడిఓ డి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో 950 మంది ఉపాధి శ్రామికులు పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మరియు ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళ డెఫ్ క్రికెట్ క్రీడాకారిణులను అభినందించిన శాప్ చైర్మన్ రవి నాయుడు



**విజయవాడ తూర్పు, 1 ఏప్రిల్ (మనం న్యూస్)**: హర్యానాలో మార్చి 23 నుండి 27, 2026 వరకు నిర్వహించిన జాతీయ స్థాయి డెఫ్ టీ10 క్రికెట్ ఛాంపియన్షిప్లో ఆంధ్రప్రదేశ్ మహిళల డెఫ్ క్రికెట్ జట్టు అద్భుత విజయాన్ని సాధించింది. మొత్తం 9 జట్లు పాల్గొన్న ఈ పోటీలో, ఫైనల్ మ్యాచ్లో ఢిల్లీ జట్టును ఓడించి ఆంధ్రప్రదేశ్ జట్టు విజేతగా నిలిచింది.ఈ సందర్భంగా, విజయవాడలోని శాప్ ప్రధాన కార్యాలయంలో శాప్ చైర్మన్ రవి నాయుడు విజేతలైన ఆంధ్రప్రదేశ్ మహిళా డెఫ్ క్రికెట్ జట్టు సభ్యులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, జట్టు సభ్యుల కృషి, పట్టుదల మరియు అంకితభావం ప్రశంసనీయమని తెలిపారు. ఇంకా రానున్న రోజుల్లో జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిల్లో మరింత ప్రతిభ కనబరిచి, రాష్ట్రానికి, దేశానికి మరిన్ని పతకాలు సాధించి కీర్తి తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బ్లైండ్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి జి. రవీంద్రబాబు, అర్జున అవార్డు గ్రహీత ఐ. అజయ్ కుమార్ రెడ్డి, జనరల్ సెక్రటరీ రఘు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి పై వైసీపీ అసలు స్టాండ్ ఏమిటి



**విజయవాడ సెంట్రల్ ఏప్రిల్ 1( మనం న్యూస్)**: అమరావతి రాజధాని విషయంలో వైసీపీ వైఖరి ఎప్పటికప్పుడు మారుతూ ప్రజల్లో గందరగోళాన్ని సృష్టిస్తోందని, అమరావతి పై వైసీపీలో ఒక్కో నాయకుడు ఒక్కో రకంగా మాట్లాడుతున్నారని, అసలు అమరావతిపై వైసీపీ స్టాండ్ ఏమిటో స్పష్టంగా చెప్పాలని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ ప్రశ్నించారు. బుధవారం ఉదయం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని 26వ డివిజన్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ, ఒకప్పుడు అమరావతిని పూర్తి స్థాయి రాజధానిగా అంగీకరించిన జగన్ అండ్ కో, తరువాత మూడు రాజధానుల పేరుతో రైతుల ఆశలను దెబ్బతీశారని విమర్శించారు. అమరావతి కోసం వేలాది మంది రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చి రాజధాని నిర్మాణానికి సహకరించారని, వారి త్యాగాలను గౌరవించడం ప్రతి ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ప్రస్తుతం పార్లమెంట్లో అమరావతికి చట్టబద్ధత రాబోతున్న నేపథ్యంలో ఇది రైతుల పోరాటానికి, త్యాగానికి లభించిన గౌరవమని తెలిపారు. కూటమి ప్రభుత్వం అమరావతిని 2028 నాటికి పూర్తి చేయాలని స్పష్టమైన లక్ష్యంతో పనిచేస్తోందని, ప్రపంచ స్థాయి మౌలిక వసతులతో దేశం గర్వించదగ్గ నగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. అమరావతి కేవలం రాజధాని మాత్రమే కాకుండా, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే అభివృద్ధి కేంద్రంగా నిలుస్తుందని, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో వల్లభనేని సతీష్, రాజేశ్వరి, తోట పాండు, కారంపూడి సత్య, కడియం ప్రకాష్, ఆరాధ్యుల విజ్జి, రాజు, శశి, అనపర్తి శివప్రసాద్, డేవిడ్ నెమలకంటి కుమారు, లలిత కుమారి రేఖ, ప్రభావతి,లక్ష్మీదేవి, సింహాచలం తదితరులు ఉన్నారు.

## ఏకా - ది వన్ చిత్ర ప్రదర్శన అదరహో..

**ప్రతి స్వరూపం విశిష్ట స్త్రీ శక్తికి ప్రతిరూపం**

**ప్రదర్శనను తిలకించిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



(విజయవాడ,మనం బ్యూరో ): సాంస్క ృతిక వారసత్వానికి ప్రోత్సాహమిస్తూ ఏకా- ది వన్ పేరుతో ఏర్పాటుచేసిన జాతీయస్థాయి సంచార చిత్ర ప్రదర్శన అద్భుతమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ప్రశంసించారు. విజయవాడ ఎంజీ రోడ్డులోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటుచేసిన ఏకా - ది వన్ జాతీయ స్థాయి సంచార చిత్ర ప్రదర్శనను కలెక్టర్ లక్ష్మీశ బుధవారం రాష్ట్ర సాంస్కృతిక సృజనాత్మక సమితి ఛైర్పర్సన్ తేజస్వి పొడపాటితో కలిసి తిలకించారు. ప్రముఖ కళాకారిణి డాక్టర్ బీనా ఉన్నికృష్ణన్ రూపొందించిన 64 యోగిని చిత్రాలను ఆసక్తిగా పరిశీలించి.. వాటి ప్రత్యేకతలను అడిగి తెలుసుకొని అభినందనలు తెలిపారు. దేశ ఆధ్యాత్మిక సంప్రదాయ ఔన్నత్యాన్ని నేటి తరానికి పరిచయం చేసేలా ఈ ప్రదర్శన ఉందని కొనియాడారు. ప్రాచీన ఆధ్యాత్మిక సంప్రదాయాన్ని నేటి సామాజిక సంభాషణ లోకి తీసుకువచ్చే ఒక సమకాలీన కళాత్మక వివరణగా కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. ఇంత మంచి ప్రదర్శనను ఏర్పాటుచేసిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

## ఎన్టీఆర్ భరోసాతో పేదలకు సామాజిక భద్రత

**- జిల్లాలో 2,26,775 మందికి రూ. 98.45 కోట్ల పంపిణీ**

**- పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



విజయవాడ,ఏప్రిల్,1,(మనం ప్రతినిధి): ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ద్వారా పేదలకు సామాజిక భద్రత లభిస్తోందని.. జిల్లాలో 2,26,775 మంది లబ్ధిదారులకు దాదాపు రూ. 98.45 కోట్ల మేర పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.కలెక్టర్ లక్ష్మీశ బుధవారం విజయవాడ అర్బన్ పరిధిలోని సీతన్నపేట ప్రాంతంలో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇంటివద్దే పెన్షన్లు అందిస్తున్న తీరును పరిశీలించారు. వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా, సమర్థవంతంగా జరుగుతోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించే ప్రక్రియను నిరంతరం కొనసాగిస్తున్నామని, ప్రభుత్వ సామాజిక భద్రత పథకాలు పేదల జీవనోపాధికి బలంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. సామాజిక భద్రత పెన్షన్లు వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు తదితరులకు ఆర్థిక స్థిరత్వం, గౌరవప్రదమైన జీవనం, ఆరోగ్య సంరక్షణను అందిస్తాయని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

# సర్పంచ్ పదవికి వన్నె తెచ్చిన కోటమ్మ

**అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చి దిద్దటంలో విశేషా కృషి.**

**పొందుగల పంచాయతీ కి జాతీయ స్థాయిలో తీసుకొచ్చిన సర్పంచ్ కోటమ్మ**



మైలవరం ఏప్రిల్ 01 మనం న్యూస్: మైనర్ పంచాయతీ, గిరిజనల జనాభా అధికం, వ్యవసాయ ఆధారిత గ్రామం ఆదాయం అంతంత మాత్రమే కాని ఎంపీ, ఎమ్మెల్యేల, ఆర్థిక సంఘం నిధులకు తోడు ఎంపీపీ, ఎంపిడిఓ సహకారంతో కోటి రూపాయలు మండల పరిషత్ నిధులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు సహకారంతో పొందుగల పంచాయతిని అభివృద్ధి పధంలో నిలిపి జాతీయ స్థాయిలో గుర్తింపును తీసుకొచ్చారు. సర్పంచ్ గుగులోతు కోటమ్మ రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ తో గిరిజన పంచాయతికి సర్పంచుగా ఎన్నికైన ఒక సాధారణ గృహిణి కోటమ్మ అందరి సహకారంతో పొందుగల గ్రామ రూపురేఖలను మార్చి తన పదవికే వన్నె తెచ్చారు. ఐదేళ్ల పదవి కాలంలో పెద్దల సహకారంతో గ్రామ అభివృద్ధికి ప్రణాళికలు రచించిన అంతర్గత రోడ్లు, స్మశానా వాటికకు రహదార్లు, డొంక రోడ్లు, డ్రైనేజిలు, చెరువులు, కాలువ కట్టలు స్మశాన వాటికలకు విద్యుత్తు వ్యవస్థ వీధి దీపాల ఏర్పాటులో ప్రేత్యేక చర్యలు తీసుకున్నారు. ముఖ్యం గా టాటా ట్రస్ట్ వారి సౌజన్యంతో ఐ ఓ టి పద్దతిని రాష్టంలో



మొట్టమొదటి సారిగా ఏర్పాటు చేసి అందరి ప్రశంసలు పొందారు. పారిశుధ్యాంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. జలజీవన్ మిషన్ లో భాగంగా రక్షిత మంచి నీటి ట్యాంకుల నిర్మాణాలు చేపట్టి ప్రజల అవసరాలకు సరిపడా నీటి అందించడంలో సర్పంచ్ కోటమ్మ కృషి ప్రశంసనీయం. రక్షిత మంచినీటి సరఫరాలో సైతం పొందుగల ఉత్తమ పంచాయతి అవార్డును సొంతం చేసుకొని ఇతర మేజర్ పంచాయతీ లకు ఆదర్శంగా నిలపడంలో ఎనలేని కృషి చేశారు. తడిచేత్త, పొడిచేత్త విడివిడిగా సేకరించి సంపద కేంద్రానికి తరలించి తద్వారా వర్మికంపోస్ట్ ఎరువులను తయారు చేసి పంచాయతీ కి ఆదాయం సమాకూర్చారు. ఆరోగ్య సిబ్బంది ద్వారా ఆరోగ్యం పై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కులమతాలు, పార్టీలకు అతీతంగా ప్రతిఒక్కరికి అందేలా కృషి చేశారు. గ్రామ సర్పంచిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి భేషజాలకు పోకుండా పార్టీలకు అతీతంగా అందరిని కలుపుకొని, గ్రామ పెద్దల సహకారం, పాలకవర్గం సలహాలు, సూచనలతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పధంలో నిలిపెందుకు తన వంతు కృషి చేశానని సర్పంచ్ కోటమ్మ తెలిపారు. దేశంలో రెండు లక్షల యాభై పంచాయతీ లు ఉండగా వెయ్యి పంచాయతీ లకు గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానం అందగా అందులో పొందుగల పంచాయతీ ఎంపిక కావడం, రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ పంచాయతీ రాజ్ శాఖ వారు గుర్తించి అవార్డుకు ఎంపిక చేయడం, కేంద్ర పెద్దల చేతుల మీదుగా ప్రతిష్టత్మాక అవార్డును అందుకొని పొందుగల కు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడం సర్పంచ్ కోటమ్మ నిస్వార్ధ సేవకు, కృషికి నిదర్శనం. ఐదేళ్లు పదవి కాలంలో పంచాయతీ అభివృద్ధికి సహకరించి, భాగస్వాములైన ప్రతి ఒక్కరికి సర్పంచ్ కోటమ్మ కృతజ్ఞతలు తెలిపారు. రాజ్యాంగం కల్పించిన హక్కుతో పోటీ చేసిన తనను సర్పంచు గా గెలిపించి, ఆదరించిన ప్రతిఒక్కరికి, సేవ చేసే భాగ్యాన్ని ప్రసాధించిన ప్రజల రుణం తీర్చుకోవడంతో సర్పంచుగా తన జన్మ ధన్యమైందని కోటమ్మ అన్నారు. సాధారణ మహిళగా, గృహిణిగా ఉన్న నేను బాధ్యతగల సర్పంచ్ పదవిలో కొనసాగటానికి, పనిచేయడానికి, తన భర్త జి.రాంబాబు అడుగడుగునా అందించిన ప్రోత్సాహం, సలహాలు, సూచనలతో ధర్యంగా, ఉత్సాహంగా పనిచేయగలిగానని, పంచాయతీ అభివృద్ధికి తనతో పాటు భర్త కృషి తోడైందాన్నారు.

# హస్తకళా సోయగాలకు సరికొత్త చేయూత..!

**- మహిళా పారిశ్రామికవేత్తలకు మార్కెటింగ్కు భరోసా**

**- సామాజిక బాధ్యతగా ప్రోత్సాహం అందించండి**

**- ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త లక్ష్యాల సాధనలో భాగస్వాములుకండి**


**- షాపింగ్ మాల్స్ ప్రతినిధులతో కలెక్టర్లు డా. జి.లక్ష్మీశ, డీకే బాలాజీ**



(విజయవాడ,మనం బ్యూరో.): సమాజ సమగ్రాభివృద్ధి లక్ష్యంగా, స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ సాకారానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త నినాదంతో ముందుకెళ్తోందని.. ఈ లక్ష్యాల సాధనలో సామాజిక బాధ్యతగా ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాల్సిన అవసరముందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, కృష్ణా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన వివిధ షాపింగ్ మాల్స్ ప్రతినిధులు, డీఆర్డీఏ, మెప్మా అధికారులు, మహిళా పారిశ్రామికవేత్తలతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కృష్ణా కలెక్టర్ డీకే బాలాజీ వర్చువల్గా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని స్వయం సహాయ సంఘాలకు చెందిన మహిళలు తయారుచేస్తున్న ఉత్పత్తులు నాణ్యతతో పాటు సంస్క ృతీ సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తున్నాయని తెలిపారు. అయితే వీటి విక్రయాల కోసం సరైన మార్కెట్ లభిస్తే మహిళల ఆదాయం పెరగడమే కాకుండా వారి ఆర్థిక సాధికారతకు దోహదపడుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో సామాజిక బాధ్యతగా షాపింగ్ మాల్స్, సూపర్ మార్కెట్ల యాజమాన్యాలు తమ వ్యాపార ప్రదేశాలలో ప్రత్యేక స్టాల్స్ కేటాయించి ఈ హస్తకళా ఉత్పత్తులను ప్రోత్సహించాలని, భావితరాలకు సృజనాత్మక సంపదను వారసత్వంగా అందించడంలో భాగస్వాములు కావాలని కోరారు. స్థానికంగా తయారవుతున్న ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా వోకల్ ఫర్ లోకల్ భావనకు బలం చేకూరుతుందని చెప్పారు. ఈ బృహత్తర కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని.. వీటితో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఎన్టీఆర్ జిల్లాలో ఏడాదికి వెయ్యి కోట్లకుపైగా జీవనోపాధి రుణాలు మహిళలకు అందుతున్నాయని.. వీటిని సద్వినియోగం చేసుకుంటూ స్వయం సమృద్ధితో సగర్వంగా నిలబడేలా చేయడంలో చేయూతనివ్వాలని కోరారు. ఉమ్మడి జిల్లాలో దాదాపు 50 వేల మంది మహిళా వ్యాపారవేత్తలు, హస్తకళా ఉత్పత్తిదారులు ఉన్నారని.. వీరికి సంస్థాగత మద్దతు అందించి అండగా నిలవాలని కోరుతున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

**వ్యాపారాల సుస్థిర ప్రగతికి చేయూతనివ్వండి: కృష్ణా కలెక్టర్ డీకే బాలాజీ**

మహిళా పారిశ్రామికవేత్తలకు రాయితీ రుణాల మంజూరు, మెరుగైన శిక్షణ వంటి అంశాల్లో ప్రభుత్వం ద్వారా విశేష చేయూత లభిస్తోందని.. అయితే మార్కెటింగ్ పరంగా మరింత చేయూతనివ్వాల్సిన అవసరముందని, ఈ విషయంలో షాపింగ్మాల్స్ చేయందించాలని కృష్ణా కలెక్టర్ డీకే బాలాజీ కోరారు. ఉమ్మడి జిల్లాలో స్వయం సహాయక సంఘాల మహిళలు చాలా నాణ్యతతో సృజనాత్మకతతో వస్తువులు ఉత్పత్తి చేస్తున్నారని, వీటికి ఓ చిన్న చేయూతతో అవకాశం ఇవ్వడం ద్వారా పెద్దపెద్ద విజయాలు అందుకునేందుకు దారిచూపినవారవుతారని పేర్కొన్నారు.సమావేశంలో డీఆర్డీఏ పీడీలు ఏఎన్వీ నాంచారరావు, వై.హరిహరనాథ్, విజయవాడ ఆర్డీవో టి.వి.సతీష్ తదితరులతో పాటు పీవీపీ, ఎల్ఈపీఎల్, డీమార్ట్, షాపర్స్టాప్, వాల్మార్ట్ ఇండియా, మోడర్న్ మార్ట్, ట్రెండ్సెట్మాల్, రిలయన్స్ తదితర మాల్స్, సూపర్మార్కెట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.



# పెట్రోల్ గ్యాస్ డీజిల్ పై వస్తున్న వదంతులు నమ్మొద్దు

**• తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు**

విజయవాడ తూర్పు ఏప్రిల్ 1 (మనం న్యూస్)ః ఇజ్రాయిల్ ఇరాన్ యుద్ధం జరుగుతున్న సమయంలో ఈ పానిక్ సిట్యువేషన్ లో ప్రజలు అ ధైర్య పడవలసిన పనిలేదు. మనకు మంచి నాయకులు ఉన్నారు వారు ఇటువంటి సందర్భాలను ఎన్నో ఫేస్ చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం వారికి ఇబ్బందులు కలగకుండా చూసుకోవడానికి సిద్ధంగా ఉన్నది. యుద్ధం వదంతుల వల్ల ఒకేరోజు ఐదు లక్షల గ్యాస్ బుకింగ్లు అవ్వడం మూలాన కొంచెం బ్యాక్లాగ్ పడిన మాట వాస్తవమే కానీ ఇప్పుడిప్పుడే పరిస్థితి చెక్కబడుతున్నది .గృహ వినియోగ గ్యాస్ కలెక్షన్ దారులకు మొత్తం మీద 16 నుండి 17 ఏజెన్సీల నుండి డెలివరీ అవ్వటం కొంచెం లేట్ అవుతున్నది. బ్లాక్ మార్కెటింగ్ చేసే గ్యాస్ ఏజెన్సీలు కొంతమంది బయట వ్యక్తులను కఠినంగా శిక్షించడం జరుగుతుంది.గృహ వినియోగదారులు 20 రోజుల తర్వాత బుక్ చేసుకోవచ్చు సివిల్ సప్లై అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి వినియోగదారుడికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని నారా చంద్రబాబు నాయుడు చెప్పడం జరిగినది. అవసరం లేకపోయినా కొంతమంది ఏదో జరుగుతుందని అనవసరంగా బుకింగులు చేసుకుంటున్నారు .దయచేసి ధైర్యంగా ఉండండి ఎటువంటి ఇబ్బందికర పరిస్థితులు లేవని ఆయన అన్నారు



# తాడేపల్లిలో ఘనంగా కేఆర్ గ్రాండ్ హోటల్ ప్రారంభం

**ముఖ్య అతిథిగా హాజరైన మంగళగిరి నియోజకవర్గ వైఎస్ ఆర్ సి పి సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి**



తాడేపల్లి, ఏప్రిల్ 1, మనం న్యూస్ః తాడేపల్లి పట్టణంలోని ఆశ్రమం రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన కేఆర్ గ్రాండ్హోటల్ను బుధవారం(01-04-2026) ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. మేడ్బార్ హాస్పిటల్ పక్కన నిర్మించిన ఓఖ జుట్చుఘీ హోటల్ ప్రాంగణంలో ఆయన కొబ్బరికాయ కొట్టి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి హోటల్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వేమారెడ్డి మాట్లాడుతూ, పెరుగుతున్న జనాభా మరియు అవసరాలకు అనుగుణంగా తాడేపల్లి వంటి ప్రాంతాల్లో అత్యాధునిక వసతులతో కూడిన హోటల్స్ రావడం శుభపరిణామమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దొంతిరెడ్డి వేమారెడ్డి తో పాటు పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు తాడిపర్తి కొండారెడ్డి, మార్రాళ్ళ పేరెడ్డి, జె. శ్రీనివాస్ రెడ్డి, వణుకూరి రామిరెడ్డి, తాడిపర్తి కొటిరెడ్డి, రామిరెడ్డి, బిక్షాలురెడ్డి, డేవిడ్ రాజు మరియు ఇతర స్థానిక ప్రముఖులు, హోటల్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# రాజధాని ఆమరావతి బిల్లు పార్లమెంట్ ఆమోదం చారిత్రాత్మకం



**ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు వరప్రసాద్ యాదవ్**

గాంధీనగర్ ఏప్రిల్ 1మనం న్యూస్: 5 కోట్ల ప్రజల ఆకాంక్షను ప్రతిభింబించే విదంగా పార్లమెంట్ ఏకగ్రీవంగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి బిల్లు ను ఆమోదించటం పట్ల అఖిల భారత ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ హర్షం వ్యక్తం చేసారు.విజయవాడ గాంధీనగర్ ఒక హోటల్ జరిగిన విలేఖర్ల సమావేశంలో వరప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ ఏపీ రాజధాని అమరావతి బిల్లు ఆమోదం కు సహకరించిన అన్ని రాజకీయ పార్టీలకు వరప్రసాద్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు.బిల్లు ఆమోదం ద్వారా ఏపీ రాజధాని అమరావతి నిర్మాణ అవశ్యకత దేశవ్యాప్తంగా మరోసారి చర్చనీయం కావటం ఏపీ రాజధాని అమరావతి నగర ఉజ్వల భవిష్యత్తుకు దోహద పడుతుందని వరప్రసాద్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, హోమ్ శాఖ మంత్రి అమిత్ షా, సీఎం చంద్రబాబు నాయుడు కు వరప్రసాద్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర నాయకులు బత్తుల కాశీ విశ్వనాథ్, విజయబాబు, ఉన్నవ సుబ్బారావు, ఏపీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# అమరావతికి వైసీపీ వ్యతిరేఖం అని వైఎస్ జగన్ ప్రజల ముందు చెప్పాలి

**డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై వైసీపీ నేతల విమర్శలు అర్ద రహితం**

**ఎన్ టీ ఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను**




జగ్గయ్యపేట ఏప్రియల్1 మనం న్యూస్ః అమరావతికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం అని వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల ముందు చెప్పాలని అలానే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల విమర్శలు అర్థరహితమని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను అన్నారు. సామినేని ఉదయభాను విడుదల చేసిన ఒక ప్రకటనలో వైసీపీ అధినేత మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రజా రాజధాని అమరావతిపై అవస్తవాలు అసత్యాలు మాత్రమే మాట్లాడారని ఎన్ టీ ఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఎన్డీఏ కుటమి ప్రభుత్వంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , సీఎం చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో అమరావతిలో నిర్మాణాలుకొనసాగుతున్నాయని వెల్లడించారు. ఎమ్మెల్యే గా గెలిచిన వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి, అసెంబ్లీకి రాకుండా కేవలం విలేకరుల సమావేశాలు నిర్వహించడానికి బెంగళూరు నుండి తాడేపల్లి కి రావడం జరుగుతుందన్నారు. విలేకరుల సమావేశం నిర్వహించి జగన్ కేవలం అమరావతిపై తన అక్కస్సును వెలగక్కడానికి మాత్రమే ఉందని రాష్ట్ర ప్రజానీకానికి అర్థమైందన్నారు. ప్లాన్ ఏ లో మూడు రాజధానులు అంటూ మాట్లాడి, నేడు ప్లాన్ బి అని మచిలీపట్నం, గుంటూరు, విజయవాడ అంటూ యూ టర్న్ తీసుకొని దానికి మరలా 'మావిగన్' అంటూ పేరు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించడం ఏ విధంగా అర్థం చేసుకోవాలో రాష్ట్ర ప్రజలకు కూడా తెలియడం లేదన్నారు. వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి, ఆ పార్టీ నేతలు మీడియాలో మాట్లాడుతూ తాము రాజధాని అమరావతికి వ్యతిరేక మని, కచ్చితంగా తాము మరల అధికారంలో వస్తే, శాసన సభలో మరో కొత్త బిల్లు పెట్టి, మారుస్తామని చెప్పడంలో ఆంతర్యం ఏంటో రాష్ట్ర ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై లేనిపోని విమర్శలువైసీపీ నేతలు చేస్తున్నారని మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వంలో పంచాయతీరాజ్ శాఖ 25 వ స్థానంలో ఉంటే, నేడు కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా తాను నిర్వహిస్తున్న పంచాయతీరాజ్ శాఖకు దేశంలోనే తొలి స్థానంలో నిలిపారని ఈ సందర్భంగా కొనియాడారు. పవన్ కళ్యాణ్ ముందు చూపుతోనే పంచాయతీరాజ్ శాఖకు దేశంలోనే తొలి స్థానానికి వచ్చిందని స్పష్టం చేశారు. ప్రజల్లో పవన్ కళ్యాణ్ కి వస్తున్న ఆదరణ చూడలేక రోజుకో వైసీపీ నేత విలేకరుల సమావేశం నిర్వహించి విమర్శించడానికి కూడా ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. అడవి తల్లి బాట పేరుతో గిరిజన ప్రాంతాలకు స్వయంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటనలు చేసి అభివృద్ధి పనులకి శంకుస్థాపనలు చేసి, పూర్తి చేసిన ఘనత కూడా ఆయనకే దక్కిందని స్పష్టం చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై మాట్లాడే అర్హత వైసీపీ నేతలకు లేదన్నారు.

# వినూత్న సాగుతో సుస్థిర ఆదాయం



**- ఎల్ నినో పరిస్థితులపై అవగాహన కల్పించాలి**

**- పీఎండీఎస్తో బహుళ ప్రయోజనాలు**

**- ప్రకృతి వ్యవసాయంతో నేలకు మనిషికీ ఆరోగ్యం**

**- ఆధునిక విజ్ఞానాన్నీ సద్వినియోగం చేసుకోవాలి**

**- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

(విజయవాడ,మనం బ్యూరో)ః రైతులు సంప్రదాయ పద్ధతులతో పాటు వినూత్న సాగు విధానాలను అనుసరించడం ద్వారా ఎలాంటి వాతావరణ పరిస్థితుల్లోనైనా సుస్థిర ఆదాయం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ద్వారా నేల సారాన్ని కాపాడటమే కాకుండా, మనుషుల ఆరోగ్యానికి కూడా భరోసా కల్పించవచ్చని, ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్ (పీఎండీఎస్) విధానాన్ని అనుసరించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.బుధవారం నగరంలోని ఏపీఏవోఎస్ అసోసియేషన్ భవనంలో పీఎండీఎస్, ప్రకృతి సాగు విధానాలతో ఎల్ నినో మిటిగేష్న జరుగుతున్న జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పాల్గొన్నారు. సాగు ఖర్చులు తగ్గించి వివిధ వాతావరణ పరిస్థితుల్లో రైతులకు సుస్థిర ఆదాయం సాధ్యం కావాలంటే పీఎండీఎస్, ట్రేసబిలిటీ, పార్టిసిపేటరీ గ్యారంటీ సిస్టమ్ (పీజీఎస్) సర్టిఫికేషన్ వంటివాటిపై దృష్టిసారించాలని.. వీటిని రైతులకు చేరువచేసేలా చేయిపట్టి నడిపించాలని సూచించారు. పీఎండీఎస్ ద్వారా ఉత్పత్తి అయ్యే పశుగ్రాసంతో పాలలో వెన్న శాతం పెరుగుతుందన్నారు. ఎల్ నినో పరిస్థితులపై అవగాహన కల్పించి.. ఆ పరిస్థితులను ఎదుర్కొనేలా సాగు విధానాలతో ప్రోత్సహించాలని సూచించారు. దీన్ని ఒక సవాలుగా స్వీకరించి, అధికారులు రైతులకు సరైన మార్గదర్శకాలు అందించాలని సూచించారు. వినూత్న సాగు విధానాల అమల్లో జిల్లాను నెం.1గా నిలపాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, జిల్లా ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, సీనియర్ కన్సల్టెంట్ అరుణ, ఏటీఎంఏ పీడీ మాధవీలత, డీడీ వెంకటేశ్వరరావు, ఇన్ఛార్జ్ డీపీఎం గోపీచంద్, వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతిఓక్కరికీ సంక్షేమ పధకాలు

**పారదర్శకంగా పంపిణీ.**

**పించన్లు పంపిణీ చేసిన కలెక్టర్.**

**ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్.**

**అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ న్యాయం చేసేందుకు కృషి.**

**గుంటూరు జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ**



గుంటూరు,అమరావతి,ఏప్రిల్,1 మనం ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పంపిణీ అర్హులైన ప్రతి ఒక్కరికి చేరువ చేయడమే లక్ష్యంగా అధికారులు పని చేయాలని గుంటూరు జిల్లా కలెక్టర్ సి.ఎం.సాయి కాంత్ వర్మ అన్నారు. ఎన్.టి.ఆర్ భరోసా పించన్లను జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ బుధవారం గుండారావు పేట స్వర్ణ వార్డు పరిధిలో పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన వెంటనే పేదల పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలతో మమేకమై వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఏ విధంగా అందుతున్నాయని ఆరా తీసారు. మంచంపైన ఉన్న దివ్యాంగురాలు మనస్వినికి, దుగ్గిపోగు సలోమి యేసయ్య, సలికినేటి ప్రేమ కుమార్ లతో వీధిలోని అందరికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 2,53,379 మంది పింఛనుదారులకు రూ.110.50 కోట్లు పంపిణీ జరుగుతుందని చెప్పారు. పింఛన్లు పంపిణీ సాఫీగా చేయాలని అధికారులను ఆదేశించారు జిల్లాలో మొత్తం పింఛన్లలో వృద్ధాప్యపు పింఛన్లు 1,13,860 వితంతువులు 71,608 చేనేతకారులు 3,765 గీతకార్మికులు 443 మత్స్యకారులు 564 ఒంటరి మహిళలు 11,265 చర్మకారులు 866 హిజ్రాలు 67 హెచ్.ఐ.వి బాధితులు 2,580 కళాకారులు 74 డప్పు కళాకారులు 847దివ్యాంగులు 24,493 వైద్య సంబంధిత పింఛనుదారులు 1,587 సైనిక సంక్షేమం 25 అభయహస్తం 3,932 అమరావతి భూముల సంబంధిత 17,413 పింఛన్లు పంపిణీ ఉన్నాయన్నారు చిన్నారులతో కలిసి ముచ్చటించి వీధిలో చిన్నారులు జిల్లా కలెక్టర్ కు పుష్పాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు చిన్నారులతో ఒకటిగా కలిసిపోయారు వారి పేర్లను అడిగారు మంచి పేరు పెట్టుకున్నారు అని ప్రశంసించారు. రోజు బడికి వెళుతున్నారా? మధ్యాహ్న భోజనం తీసుకుంటున్నారా అని అడిగారు. బాగా చదవాలి అని సూచించారు. పింకీ అనే చిన్నారిని ఎత్తుకుని నీ పేరు బాగుంది అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి.విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు